# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 120 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 9 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## ఇక గంటల్లోనే చెక్కుల క్లియరెన్స్

### ప్రక్రియలో మార్పులకు ఆర్‌బిఐ సిద్ధం

### వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

ముంబై, ఆగస్ట్ 8 (ప్రభాత ఉదయం): డిజిటల్ యుగం లోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏద్కెనా ఆలస్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే అని చెప్ప తప్పదు. ఎవరైనా తమ పేరు విరీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకో వడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇతర మార్గాల్లో సత్వరమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిపై దృష్టిసారించింది. కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ జరిగేలా సంబంధిత పక్రియలో కీలక మార్పును ప్రకటించింది. ఆర్‌బీఐ ..మిగతా 2లో

# అమెరికాలో పెట్టుబడుల వేట

**సీఎం రేవంత్ చర్చలు ఫలవంతం**
**పలు కంపెనీలు పెట్టుబడులకు సిద్ధ**
**ఒప్పందాలన్నీ ఖచ్చితంగా తెలంగాణ అభివృద్ధి కోసమే**
**నిరాధార వార్తలపై ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ వివరణ**



హైదరాబాద్, ఆగస్ట్ 8 (ప్రభాత ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులన్నీ బోగస్ అంటూ ప్రచారం జరగడాన్ని ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తీవ్రంగా ఖండిరచారు. మొన్న, నిన్న చేసిన కొన్ని పెట్టుబడుల ప్రకటనలు బోగస్ అని వార్తలు వెల్లువెత్తిన నేపథ్యంలో ..మిగతా 2లో

## బెంగాల్ మాజీ సిఎం..కమ్యూనిస్ట్ దిగ్గజం

## బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత



కోల్‌కతా, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు శిఖరం బుద్ధదేవ్ భట్టాచార్జీ (80) తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన.. కోల్‌కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. గతేడాది న్యుమోనియా సోకడంపాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో తరుచూ ఆస్పత్రికి వెళ్లి వస్తుండేవారు. అయితే ..మిగతా 2లో






## మేడిగడ్డ, సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దే

### లోపభూయిష్టంగా ప్రాజెక్టుల నిర్మాణం

### విద్యుత్ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష

### నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశం



హైదరాబాద్, ఆగస్ట్ 8 (ప్రభాత ఉదయం): మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం కూడా గత భారాస పాలకులదే నని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని విమర్శించారు. నాసికరమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో భారాస హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ ..మిగతా 2లో




## వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో రగడ

### బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి

### అంగీకరించేది లేదన్న ఎంఐఎం

### జెసిసికి పంపుతున్నట్లు మంత్రి కిరణ్ రిజు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్ట్ 8 (ప్రభాత ఉదయం): వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లు గురువారం లోక్‌సభ ముందుకొచ్చింది. దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ..మిగతా 2లో



## హైకోర్టు ఏజీపీగా జి.చాణక్య నియామకం

హైదరాబాద్, ఆగస్టు 8 (ప్రభాత ఉదయం) తెలంగాణ హైకోర్టు ఏజీపీగా జి చాణక్య నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర న్యాయ వ్యవహారాల కార్యదర్శి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జి చాణక్య గత తొమ్మిది సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. జి చాణక్య ఏజీపీగా నియమితులైన సందర్భంగా న్యాయవాదులు కుమార్, మహేందర్, శివ, రాఘవేందర్, రాకేష్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీఎస్టీ కుంభకోణం కేసు... మాజీ సీఎస్ సోమేశ్‌కు సీఐడీ నోటీసులు

2




# అమెరికాలో పెట్టుబడుల వేట

మొదటి పేజీ తరువాయి...

జయేశ్ రంజన్ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు. తెలంగాణకు పెట్టుబడులన్నీ వాస్తవమే అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమెరికాలో చేస్తున్న మీటింగుల విశ్వసనీయత మీద తెలంగాణ ప్రజలకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు. అన్ని విషయాలు చెక్ చేసిన తర్వాతే మీటింగ్‌లు చేస్తున్నామని జయేష్ రంజన్ వీడియోలో స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్లో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్‌లో తమ సంస్థను నెలకొల్పేందుకు సిద్ధమైంది. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో ఈ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు డెన్నిస్ హొవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడిరచారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛా÷%-%ల్గం÷స్ స్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్.. ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్ ఆపిల్ పార్క్ వెళ్లనున్నారు. ఆపిల్ మ్యానిఫాక్చర్ టీమ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు,



కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ కానున్నారు. ట్రినేట్ కంపెనీ సీఈఓతో చర్చించనున్నారు. ఆరమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీతో భేటీ అయి హైదారాబాద్‌లో ఆ కంపెనీ డేటా సెంటర్స్ విస్తరణ కోసం చర్చలు నిర్వహించనున్నారు. పలువురు టెక్ కంపెనీల ప్రతినిధులతో లంచ్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. అంగెన్ సంస్థ సీనియర్ లీడర్‌షిప్‌తో పెట్టుబడులపై చర్చలు నిర్వహించనున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ రెనేశాస్ తో, మ్యానిఫాక్చర్ సంస్థ అమాట్‌తో ఇన్వెస్ట్‌మెంట్‌పై చర్చలు నిర్వహించనున్నారు. పలు బిజినెస్ సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశంలో రేవంత్ పాల్గొననున్నారు. అలాగే బుధవారం ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో చర్చలు సఫలం కానున్నాయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, స్కిల్ యూనివర్సిటీ, ప్రజారోగ్య రంగాల్లో సహకారం అందించడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీకి నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 400 కోట్లు పెట్టుబడితో ఇన్జెక్టబుల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించేలా వివింట్ సంస్థ కృషి చేస్తామని తెలిపింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఇన్నోవేషన్ డెవలప్మెంట్ కోసం కార్నింగ్ కంపెనీ సహకరిస్తామని తెలిపింది. అంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగంలో సహకారం కోసం కార్నింగ్ కంపెనీతో తెలంగాణ సర్కార్ ఎంఓయూ కుదుర్చుకుంది.



## జూరాలకు మళ్లీ పెరిగిన వరద

గద్వాల, ఆగస్టు 8 (ప్రభాత ఉదయం): జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి మళ్లీ పెరిగింది. కర్ణాటక, మహారాష్ట్రతోపాటు వరదతో పాటు భీమా నది నుండి వస్తున్న వరదతో కృష్ణమ్మ పోటెత్తుతున్నది. కర్ణాటక జలాశయాలు ఇప్పటికే పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకోగ ఎగువ నుంచి జూరాల ప్రాజెక్టుకు 3,15,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండటంతో అధికారులు ప్రాజెక్టు 45 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 317.960 మీటర్ల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్టంగా 9.65 టీఎంసీలకు గాను 8.531 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. గురువారం రాత్రి జూరాల ప్రాజెక్టుకు 3.15 లక్షల క్యూసెక్కులు, శ్రీశైలానికి 3.35 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నారు.

## ఇక గంటల్లోనే చెక్కుల క్లియరెన్స్

మొదటి పేజీ తరువాయి...

ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియరెన్సుకు ప్రస్తుతం టీ-1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ విధానంలో మార్పులు చేయనున్నారు. బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా.. ఇకపై 'ఆన్ రియల్‌టైజేషన్ సెటిల్‌మెంట్' విధానాన్ని అవలంబించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీనివల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడిరచారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇక నిరంతర చెక్ క్లియరెన్స్‌ను చేపట్టాలన్నారు.



## అమెరికాలో కొనసాగుతున్న సీఎం పర్యటన

**కాగ్నిజెంట్,చార్లెస్ స్వాబ్ తదితర సంస్థలకు స్వాగతం**

**బిజీ బిజీగా గడుపుతున్న రేవంత్ రెడ్డి**

**పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా ఒప్పందాలు**

**డల్లాస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం**

హైదరాబాద్, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబ డులు రాబట్టడమే లక్ష్యంగా అమెరికాలో వివిధ బహుళజాతి సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 3న అమెరికా వెళ్లిన సీఎం ఇప్పటి వరకు ఐదు రోజుల వ్యవధిలో 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ క్రమంలో టెక్సాస్ చేరుకున్న సిఎం బృందం డల్లాస్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళి అర్పించింది. పూలమాలు వేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీదర్ బాబు, కోమటిరెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు. ఇక ఒప్పందాల్లో భాగంగా కాగ్నిజెంట్ సంస్థ త్వరలో హైదరాబాద్ లో అతిపెద్ద క్యాంపస్ ను ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ క్యాంపస్ ఏర్పాటు అయితే 15 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వాల్ష్ కార్రా హెూల్డింగ్స్ సంస్థ వీ?హబ్ లో ఐదు మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. తెలంగాణ స్టార్టప్?లలో 100 మిలియన్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆర్సీసియం సంస్థతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ ద్వారా దాదాపు 500 హై? ఎండ్ టెక్ ఉద్యోగాలు లభిస్తాయి. స్వచ్ఛ్ బయో సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటిచింది. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా ఐదు వందల మందికి కొలువులు రానున్నాయి. మరో సంస్థ ట్రైజిన్ టెక్నాలజీస్ హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ డెవెలప్మెంట్, డెలివరీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. హెచ్‌సీఏ హెల్త్ కేర్ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో క్యాంపస్ విస్తరించేందుకు అంగీకారం తెలిపింది. గ్లాస్ ట్యూబింగ్ ఫెసిలిటీ కేంద్రంలో వచ్చే ఏడాది వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించనున్నట్టు కార్నింగ్ సంస్థ వెల్లడిరచింది. వివింట్ ఫార్మా 400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు తెలిపింది. ఈ సంస్థ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. స్వాబ్ హైదరాబాద్‌లో భారతదేశంలోనే మొదటి టెక్నాలజీ డెవెలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. ఈ సంస్థ ఇండియాలో ఎంచుకున్న మొట్టమొదటి నగరం హైదరాబాద్ కావడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం అయ్యేందుకు వరల్డ్ బ్యాంకు సంసిద్ధతను ప్రకటించింది.

## వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో రగడ

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తమైంది. దీంతో బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీని పంపుతామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడిరచారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కిరణ్ రిజిజు గురువారం దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై సభలో చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రంపై ధ్వజమెత్తారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ దీన్ని ఖండిరచింది. ముస్లింల హక్కుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని విపక్ష నేతలు భగ్గుమన్నారు. అయితే, విపక్షాల ఆరోపణలను కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపాం. దీని వల్ల మతపరమైన స్వేచ్ఛకు ఆటంకం ఉండదు. ఇతరుల హక్కులను హరిస్తుందనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇప్పటివరకు హక్కులు పొందని వారికి దీంతో ప్రయోజనం చేకూరుతుంది. వక్ఫ్ బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపీలు చెప్పారు. కొందరు ఎంపీలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీలు సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్ బోర్డులో వివిధ మతాల సభ్యులుండాలని మేం చెప్పట్లేదు. పార్లమెంట్ సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలంటున్నాం అని కేంద్రమంత్రి వివరించారు. అయితే, విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నట్లు రిజిజు వెల్లడిరచారు. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువల మేర వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భాజపా సర్కారు ఎప్పట్నుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తోందని, ఇది సరైన నిర్ణయం కాదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇదివరకే ఈ బిల్లును వ్యతిరేకించింది. ఈక్రమంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ సందర్భంగా రచ్చ రచ్చ అయింది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రతిపక్ష ఇండియా కూటమి వ్యతిరేకించింది. వక్ఫ్ బోర్డులో కేంద్రం జోక్యంపై ఎంఐఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్రం చేసిన సవరణలను ఇండియా కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో వక్ఫ్ బోర్డును బిల్లును జేపీసీకి అప్పగించింది కేంద్రం. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 ఆస్తి నిర్వహణపై వక్ఫ్ బోర్డుల అధికారాన్ని పరిమితం చేయడం, ప్రభుత్వ పర్యవేక్షణను పెంచడం ఈ సవరణ బిల్లు లక్ష్యం. మూల్యాంకనం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వక్ఫ్ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేయాలి. చట్టం ప్రారంభానికి ముందు లేదా తర్వాత వక్ఫ్ ఆస్తులుగా గుర్తించిన ప్రభుత్వ ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా పరిగణించబడవు. జిల్లా కలెక్టర్ ఆస్తి వక్ఫ్ లేదా ప్రభుత్వ భూమి అని నిర్ణయిస్తారు, వారి నిర్ణయం అంతిమంగా ఉంటుంది. కలెక్టర్ రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. కలెక్టర్ నివేదిక అందే వరకు వక్ఫ్ ఆస్తులను గుర్తించరు. వక్ఫ్ బోర్డు నిర్ణయాలకు సంబంధించిన వివాదాలు ఇప్పుడు హైకోర్టులను ఆశ్రయించవచ్చు. మౌఖిక ప్రకటనల ఆధారంగా ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించే నిబంధనలను బిల్లు తొలగిస్తుంది. కంఎ÷%-%ట్రోలర్, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా లేదా నియమించబడిన అధికారులచే నియమించబడిన ఆడిటర్లచే వక్ఫ్ ఆస్తుల ఆడిట్‌లను ఆదేశించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది.సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ , రాష్ట్ర బోర్డులలో మహిళా ప్రాతినిధ్యం ఉండేలా సవరణలు కూడా కోరుతున్నాయి. 1995 నాటి వక్ఫ్ బోర్డుల చట్టానికి కేందప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులు రాజకీయ చర్చకు దారితీశాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ముస్లిం సమాజం వారి భూమి, ఆస్తులు , మతపరమైన వ్యవహారాలను నిర్వహించే స్వేచ్ఛ నుండి తొలగించడానికి ఈ సవరణలు తీసుకొస్తున్నారని అని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వక్ఫ్ బోర్డులను నియంత్రించాల్సిన అవసరం ఉందని ముస్లిం సమాజమే కోరుకుంటుందని అధికార ఎన్‌డిఎ వాదిస్తోంది. వక్ఫ్ ఆస్తి అనేది ఒక దస్తావేజు ద్వారా దేవుని పేరు మీద ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేయబడిన స్థిరాస్తులను సూచిస్తుంది. ఇది అధికారిక డాక్యుమెంటేషన్‌కు ముందు నాటిది కావడంతో చాలా కాలం పాటు ఉపయోగించిన ఆస్తులను కూడా వక్ఫ్ ఆస్తులుగా పరిగణించవచ్చు. ఈ ఆస్తులు పబ్లిక్ ధార్మిక ప్రయోజనాల కోసం లేదా ఒక వ్యక్తి వారసులకు ప్రైవేట్ ప్రయోజనం కోసం కేటాయించబడతాయి. వక్ఫ్ ఆస్తులు బదిలీ చేయబడవు. భగవంతుని పేరు మీద శాశ్వతంగా ఉంచబడతాయి. ఆదాయం సాధారణంగా విద్యా సంస్థలు, శ్మశానవాటికలు, మసీదులు, ఆశ్రయాలకు నిధులు సమకూరుస్తుంది. అనేక మంది ముస్లింలకు ప్రయోజనం చేకూరుస్తుంది.



## మేడిగడ్డ, సుంకిశాల పాపం బీఆర్‌ఎస్‌దే

మొదటి పేజీ తరువాయి...

కూలిందన్నారు. భారాస కాలం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆరోపించారు. కూలిపోయే గోడలు కట్టి.. మరొకరిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై హైదరాబాద్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టలేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజైన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని...దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు. 2021లో మొదలు 2023 జూలైలో సుంకిశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాపాలను తమపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్గి÷ర్ అయ్యారు. పాపాలను భరించలేక ఇప్పటికే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పదోన్నతులపై ఉద్యోగులతో చర్చిస్తామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏద్కెనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు.

## బెంగాల్ మాజీ సిఎం.. కమ్యూనిస్ట్ దిగ్గజం బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

మొదటి పేజీ తరువాయి...

గురువారం నాడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోన్కైన బుద్ధదేవ్ మృతిచెందారు. పెద్దాయన ఇకలేరన్న వార్తతో కుటుంబ సభ్యులు, అభిమానులు, సీపీఎం కార్యకర్తలు, నేతలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా.. భట్టాచార్జీకి భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. మార్చి1, 1944న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన బుద్ధదేవ్.. కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత చదువులు చదివారు. బెంగాల్ సాహిత్యం చదివిన ఆయన.. ఉపాధ్యాయుడిగా కెరీర్ మొదలుపెట్టారు. ఇక ప్రజాసేవే లక్ష్యంగా 1966 రాజకీయాల్లోకి వచ్చి.. పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1968లో జరిగిన వియత్నాం ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. ఈ క్రమంలోనే.. 1968లో యువజన విభాగం అయిన డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రమోద్ దాస్‌గుప్తా.. బుద్ధదేవ్‌కు గురువు అని చెప్పుకుంటూ ఉంటారు. 1977లో కాశీపూర్%-%బెల్గాచియా నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

## జీఎస్టీ కుంభకోణం కేసు... మాజీ సీఎస్ సోమేశ్‌కు సీఐడీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి...

జీఎస్టీ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడి కి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్‌ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఫ్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్స్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ధి చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది. వీలైనంత వేగంగా విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్న నేపథ్యంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. కొద్దిరోజుల్లోనే నోటీసులు అందించి వారిని విచారించేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు అధికారులను విచారించిన తర్వాత కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

### న్యాయవాదులపై పోలీసుల దాడిని నిరసిస్తూ

# కోర్ట్ విధులు బహిష్కరణ

కోర్టుముందు నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు



**న్యాయవాదులపై పోలీసుల దాడి అమానుషం**

**రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్**

రాజేంద్రనగర్,ఆగస్టు 08(ప్రభాత ఉదయం) న్యాయవాదులు అమృత రావు,కవిత దంపతులపై జనగామ పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ రాజేంద్రనగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి గురువారం ఉప్పరపల్లి రాజేంద్రనగర్ కోర్ట్ ఆవరణలో నిరసన,ఆందోళన చేపట్టారు.ఈ మేరకు కోర్టు న్యాయవాదులు రెండు రోజులు విధుల బహిష్కరణకు పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...ఓకేసు విషయంలో మాట్లాడేందుకు పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఇద్దరు న్యాయవాదులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి దాడి చేశారని ఆరోపించింది.న్యాయవాద దాడి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.దాడి చేసి రెండు రోజులు గడుస్తున్నా ఇంత వరకు జనగామ డీసీపీ,ఏసీపీ ఎలాంటి కేసు నమోదు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడులు న్యాయవాదుల హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తరచు తెలుగు రాష్ట్రాల్లో పలు కేసుల్లో వాదిస్తున్న న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని శీలం తిరుపతిరెడ్డి ఆరోపించారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్ట్ ను అమలు చేయాలని కోరారు.సమాజంలో న్యాయాన్ని రక్షించేందుకు కృషి చేస్తున్న న్యాయవాదులపై పోలీసులు దాడులకు పాల్పడడం దారుణమని రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా మండిపడ్డాది.న్యాయవాదులపై దాడులకు పాల్పడిన పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని శీలం తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.అనంతరం న్యాయవాది మొహమ్మద్ యాసిన్ అయ్యుబి మాట్లాడుతూ...జనగాంలో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన పోలీస్ అధికారుల్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి టి.ఎల్.శ్రీధర్రెడ్డి, నాయక్,ప్రతాప్, కృష్ణ,సుధాకర్ రెడ్డి,పూర్ణచందర్ రెడ్డి,ప్రతాప్, ఖలీల్,పాషా, హరిప్రసాద్ రెడ్డి,అయ్యప్పరెడ్డి,శ్రీనివాస్ నాయుడు,అనిల్ చారి,మౌనిక,ఫ్లోరెన్స్,సిద్దయ్య, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ సాగర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

రాజేంద్రనగర్, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సాగర్ గౌడ్ జన్మదిన వేడుకలు స్నేహితులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గురువారం కార్పొరేటర్ సాగర్ గౌడ్ జన్మదిన సందర్భంగా యువ నాయకులు మజ్జిగ నరేష్ యాదవ్, బద్దం శ్రీకాంత్ రెడ్డి, ఇర్లపల్లి ప్రవీణ్ లు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువార్త సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ ఆలయాల కూల్చివేత దుర్మార్గపు చర్య

**రామరాజ్య ప్రశాసన్ అఖిల భారతీయ ప్రశాసక్ రాచూరి రాజశేఖర్**



రాజేంద్రనగర్, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) బంగ్లాదేశ్ లో హిందూ ఆలయాల కూల్చివేత దుర్మార్గపు చర్య అని రామరాజ్య ప్రశాసన్ అఖిల భారతీయ ప్రశాసక్ రాచూరి రాజశేఖర్ అన్నారు. గురువారం బంగ్లాదేశ్ లో దేవాలయాల కూల్చివేత మైనారిటీలైన హిందువులపై దాడుల పై రామరాజ్య ప్రశాసన్ అఖిల భారతీయ ప్రశాసక్ రాచూరి రాజశేఖర్ అధ్యక్షతన జాతీయ పదాధికారుల వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. జాతీయ పదాధికరుల నిర్ణయం మేరకు భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ కి కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ లకు ఇమెయిల్ ద్వారా బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులు సురక్షితంగా లేరని వారి మాన ప్రాణ సంపత్తి లపై దాడులు జరుగుతున్నాయన్నారు. అక్కడ జరుగుతున్న విధ్వంసకాండ సోషల్ మీడియా టీవీ ల ద్వారా ప్రపంచమంతా చూస్తోంది ఆడబిడ్డల ఆర్తనాదాలు కేకలు వింటున్న ప్రతి భారతీయుడికి భాధ కలుగుతుందన్నారు. భారత దేశం నుండి పాకిస్తాన్, పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ విడిపోయినప్పటి నుండి ఇప్పటి వరకు అమాయకమైన హిందువులపై అత్యాచారాలు దౌర్జన్యాలు అణిచివేతలు కొనసాగుతున్నాయని ఆయా దేశాల్లో ఎంతమందైతే హిందువులు ఉన్నారో ఎవరైతే భారత దేశానికి రావాలని అనుసుకుంటున్నారో ఈ క్రమం లో యుద్ధ ప్రాతిపదికన వారిని హెూం లాండ్ పశ్చిమ బెంగాల్ లో స్థిరపడడానికి అవకాశం కల్పించాలన్నారు. ఆ శరణార్థులకు అయ్యే ఖర్చు మైనారిటీ లకు రక్షణ కల్పించలేని అసమర్థ బంగ్లాదేశ్ తోనే తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశం లో జాతీయ ముఖ్య ప్రశాసక్ భాస్కర్ సింగ్, జాతీయ రాజ్, కోశాధికారి శ్రవణ్ , జాతీయ సంరక్షక్ వై. శ్రీధర్, అయోధ్య ప్రభారి, రవి , ఉత్తర భారత్ ప్రశాసక్ భాగేశ్ శ్రీవాస్తవ, పశ్చిమ భారత్ ప్రశాసక్ జితేందర్, తూర్పు భారత్ ప్రశాసక్ ఆతిష్ , దక్షిణ భారత్ ప్రముఖ్ మహాలక్ష్మి లు పాల్గొన్నారు.

## యూనస్ సారథ్యంలో కొత్త ప్రభుత్వం

**శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ**

ఢాకా, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) రిజర్వేషన్ల కోటా కారణంగా చెలరేగిన హింసతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. 15 ఏళ్ల తర్వాత తొలిసారి ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వానికి సారథిగా నోబెల్ అవార్డ్ గ్రహీత ముహమ్మద్ యూనస్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తన విధులను నిబద్ధతతో చేస్తానని యూనస్ పేర్కొన్నారు. రాజ్యాంగ రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటానని ఆయన వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ సారథిగా బాధ్యతలు స్వీకరించిన ముహమ్మద్ యూనస్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. బంగ్లాదేశ్‌లో వీలైనంత త్వరగా సాధారణ స్థితికి రావాలని భారత్ కోరుకుంటోందని మోదీ అన్నారు. సాధారణ పరిస్థితి నెలకొంటే హిందువులతో పాటు ఇతర మైనారిటీలు భద్రతంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. 'ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ కొత్త బాధ్యతలు స్వీకరించిన వేళ ఆయనకు నా శుభాకాంక్షలు. హిందువులు, ఇతర అన్ని మైనారిటీ వర్గాల భద్రత, రక్షణకు భరోసానిస్తూ వీలైనంత త్వరగా సాధారణ స్థితికి దేశం చేరుకోవాలని భారత్ ఆశిస్తోంది. ఇరుదేశ ప్రజల శాంతి, భద్రత, పురోగతి సాకారం చేసేందుకుగానూ బంగ్లాదేశ్‌తో కలిసి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కాగా 84 ఏళ్ల ముహమ్మద్ యూనస్ 2006లో నోబెల్ శాంతి అవార్డును గెలుచుకున్నారు. పేదలకు ఎలాంటి పూచికత్తు లేకుండా సూక్ష్మ రుణాలను ఇవ్వడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చంటూ ఆయన ప్రతిపాదించారు. అంతేకాదు స్వయంగా 'గ్రామీణ బ్యాంక్'ను ఏర్పాటు చేశారు. ఈ కారణాలతో ఆయనకు నోబెల్ బహుమతి దక్కింది.



కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

## కేరళ వరద బాధితులకు దాతలు సహాయం అందించాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి. జిఎం కురుమయ్య.**

రాజేంద్రనగర్, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) కేరళ వరద బాధితులకు దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని రాజేంద్రనగర్ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎం కురుమయ్య కోరారు. గురువారం సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర లోని వాయినాడ్ వరద బాతుల కోసం విరాళాలు సేకరించారు. సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడవాంబే కాలనీ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గరలో దుకాణ షాపులలోప్ల కార్డులు, డబ్బాతో తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు ఎన్ జంగయ్య, ఎస్ మోహన్ ,స్థానిక నాయకుడు ఎస్ గాలయ్య, కే గురు, సిద్ధార్థ తదితరుల ఆధ్వర్యంలో దాతల నుండి 2050 రూపాయలు సేకరించినట్లు కుర్మయ్య తెలిపారు. దాతల నుండి సేకరించిన నగదును సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీకి పంపించడం జరిగిందన్నారు.




పెద్ద తాళ్లకుంటలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ రవికుమార్

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కను నాటాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కోరారు. గురువారం స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెద్ద తాళ్లకుంట చెరువులో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఏం సంగీత లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.



### హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా

## ఎగురవేయాలి

**ఇంటింటికి త్రివర్ణ పథకాం.. అందజేస్తున్న బిజెపి నాయకులు**

రాజేంద్రనగర్, ఆగస్టు8(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని వాడవాడనా నిర్వహించాలని బిజెపి నాయకులు ప్రజలను కోరారు. గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడలో పార్టీ నాయకులు నారగుడెం మల్లారెడ్డి త్రివర్ణ పతాకాలను అందుకుని ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ...భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి దేశభక్తిని చాటి ప్రతీ ఇంటిపై మువ్వన్నెల జండా రెపరేపలాడేలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని తలపెట్టారని మన దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేసారని వారిని స్మరించుకుంటూ యువత వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. దేశ హితం కోసం ఎంతగానో ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడుతాయని అన్నారు .అత్తాపూర్ పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలను అందరికి అందుబాటులో ఉండేలా అధిక మొత్తంలో తెప్పించారన్నారు. ఒక జాతీయ జెండా పోస్ట్ ఆఫీస్ లో 25 రూపాయలకు విక్రయిస్తున్నారని ఆసక్తిగల ఖరీదు చేసి పంద్రాగస్టు రోజు ఇంటి పై ఎగరవేయాలని కోరారు. ఈ జెండాలను పార్టీలకు అతీతంగా ఆగస్టు 15 వరకు దేశభక్తితో పంపిణీ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాకులారం కృష్ణ ,సాయి యాదవ్ సోమనాధ్ రెడ్డి ,కిరణ్ అమృత తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ కార్డుల జారీ కోసం

## కేబినేట్ సబ్ కమిటీ

హైదరాబాద్, ఆగస్టు8(ప్రభాత ఉదయం) కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీ కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటైంది. పౌరసఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఛైర్మన్‌గా, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారు. ఇటీవల కేబినెట్ నిర్ణయం మేరకు సీఎస్ శాంతి కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల జారీకి అర్హతలు, విధివిధానాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేయనుంది. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు వేర్వేరుగా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. రేషన్ కార్డుల కోసం వార్షికాదాయం, భూ పరిమితి తదితర అంశాలపై సబ్ కమిటీ అధ్యయనం చేయనుంది.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మొక్క నాటుతున్న కలెక్టర్ శశాంక, మేయర్ శ్రీలత ..




మురికి కాలువలో దోమల నివారణ మందులు చల్లుతున్న కలెక్టర్ శశాంక...



కలెక్టర్ శశాంకతో కార్పొరేషన్ లో అభివృద్ధి పై చర్చిస్తున్న మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్

**కలెక్టర్, మెజిస్ట్రేట్ శశాంక**

బండ్లగూడ, ఆగస్ట్ 8(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి అండ్ టీ కాలనీలో మన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ,మెజిస్ట్రేట్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని పి ఆంటీ కాలనీ, వై జంక్షన్ వద్ద మొక్కలు నాటారు.లార్డ్స్ కళాశాల రోడ్లో ఉన్న నీటి గుంతలో ఆయిల్ బాల్స్ వదిలి దోమ లార్వా నశించేందుకు టెమిఫాస్ స్ప్రే చేయడంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మద్దెల లతాప్రేమ్ గౌడ్, కమీషనర్ బి. శరత్ చంద్ర, 7 వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య , డి ఈ ఈ యాదయ్య, ఏ ఈ ఈ రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, సీనియర్ , జూనియర్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జోగులాంబ ఆలయంలో ప్రసాది స్కీం భవనం పనులు పూర్తి చేయండి

## కలెక్టర్ సంతోష్



జోగులాంబ ఆలయ పునర్నిర్మాణ పనులపై సమీక్షి స్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్



ఆలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలి స్తున్న కలెక్టర్ సంతోష్



అలంపూర్ పుణ్యక్షేత్రం వద్ద పుష్కర ఘాటును పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

అలంపూర్, ఆగస్టు8(ప్రభాత ఉదయం) చారిత్రాత్మక జోగులాంబ ఆలయంలో ప్రసాద్ స్కీం భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ఈనెల 25న దేవదాయ శాఖకు అప్పజెప్పాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆలంపూర్ పట్టణంలోని జోగులాంబ దేవస్థానంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన ప్రసాద్ స్కీం భవనాన్ని జిల్లా కలెక్టర్ టూరిజం శాఖ, పురావస్తు శాఖ, రెవెన్యూ శాఖ మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ... గ్రౌండ్ ఫ్లోర్ లో గల 300 మందికి సరిపడే అన్నదాన సత్రాన్ని, వంటగది, స్త్రీలు, పురుషులు వేరువేరుగా వినియోగించుకునే విధంగా నిర్మించిన మరుగుదొడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. త్రాగునీరు , వంటలు చేసేందుకు ఉపయోగించుకునే విధంగా మిషన్ భగీరథ నీరు అందించాలన్నారు. భక్తుల కోసం మరుగుదొడ్లు ఇతర అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇతర నీటి అవసరాలకు అనువైన స్థలం పరిశీలిస్తే బోర్ వేసేందుకు నిధులు అందజేయడం జరుగుతుందని, పట్టణంలోని మెయిన్ వాటర్ పైప్ లైన్ నుండి నీరు తీసుకోవద్దని సూచించారు. భవనంలో అసంపూర్తిగా ఉన్న దుకాణాల సముదాయ పనులను పూర్తి చేసి టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. పుష్కర ఘాట్, దేవస్థానానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. పార్కింగ్ స్థలంలో అవసరమైన పనులను చేపట్టి టెండర్ టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. దేవాలయ పరిసరాలను శుభ్రపరిచి, వ్యర్థ వస్తువులను తొలగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలతో పాటు, ప్రసాద్ స్కీం భవనాన్ని, పుష్కర ఘాటు, పార్కింగ్ స్థలాలను కలెక్టర్ విస్తృతంగా పరిశీలించారు. పై అంతస్తులలో భక్తుల కోసం నిర్మిస్తున్న రూమ్ ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసి వెంటనే గ్రౌండ్ ఫ్లోర్ అందజేయాలని, మిగతా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదర్శించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాజెక్టు ముఖ్య అధికారి అనంతరావు, కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ డా. రోహిణి పాండే, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, దేవదాయ శాఖ ఈవో పురేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ లో మాంసం దుకాణం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# స్వయం ఉపాధి పథకాలతో ఆర్థికంగా ఎదగాలి

## మాంస విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, ఆగస్టు 7( ప్రభాత్ ఉదయం) విద్యావంతులైన యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదిగి జీవితంలో స్థిరపడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. శంషాబాద్ పట్టణం కేంద్రంలో షాబాద్ రహదారిపై కాచారం గ్రామం వద్ద నానాజీపూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ జి ఏర్పాటుచేసిన ఈశ్వర్ చికెన్,మటన్ సెంటర్ ను ప్రారంభించారు. విద్యావంతులైన యువతీ యువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమకు అనుభవం ఉన్న వ్యాపారాలలో ముందుకు సాగితే ప్రభుత్వం కూడా సహకరిస్తుందని సూచించారు. ఇతర సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వారు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వాటిని అందుబాటులోకి తీసుకువస్తే మెరుగైన వ్యాపారం జరుగుతుందని అన్నారు. కాచారం చౌరస్తాలో చికెన్ మటన్ సెంటర్ ను ఏర్పాటు చేసిన ఈశ్వర్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కోడిగంటి చంద్ర రెడ్డి. నీరటి రాజు ముదిరాజ్. ఈరే కార్ శివాజీ. రామ్ గోపాల్. బోనగిరి సత్తయ్య. జగన్నాథం . బిక్షపతి. రాజ్ కుమార్.దేవరకొండ రమేష్ యాదవ్. అయినాల సింహారెడ్డి. అనగోనే శ్రీకాంత్ గౌడ్ . ప్రభు సాగర్. నీరటి శేఖర్ ముదిరాజ్. చందనవెల్లి శ్రీనివాస్ .అశోక్ ముదిరాజ్.తదితరులు పాల్గొన్నారు.



# బడి పిల్లలకు నాణ్యతమైన పరీక్షలు చేపట్టాలి

## జిల్లా వైద్యారోగశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8(ప్రభాత ఉదయం)బడి పిల్లలకు నాణ్యతమైన పరీక్షలు చేపట్టాలని జిల్లా వైద్యారోగశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్ కే ) గద్వాల మండలం, అలంపూర్ మండలాలలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, ఇబ్బంది బృందానికి ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప సమీక్ష సమావేశం తీసుకున్నారు.. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధప్ప మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం పిల్లల మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరిచాలన్నారు. సమాజంలోని పిల్లలందరికీ సమగ్ర సంరక్షణ అందించే కార్యక్రమంగా భావించి పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు ముందుగానే గుర్తించి, ఉచిత చికిత్స అందించాలన్నారు. 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించడం, అందులో కార్డియాక్ కేసులు, పుట్టకతో వచ్చే లోపాలకు చికిత్స అందించడానికి తద్వారా పిల్లలకు సకాలంలో సంరక్షణ అందించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం స్కూల్ ఆర్ బి.ఎస్.కె సిబ్బంది సమయపాలన పాటించి పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్ష రేసులో చిట్టెం పురుషోత్తం రెడ్డి



గద్వాల ,ఆగస్టు8(ప్రభాత ఉదయం) భారత జాతీయ యువజన కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా జిల్లా అధ్యక్ష అభ్యర్థిగా విద్యార్థి ఉద్యమ నాయకుడు విద్యార్థి హక్కుల కోసం, తెలంగాణ ఉద్యమం లో, గద్వాల జిల్లా ఉద్యమం లో అనేక పోరాటాలలో పోలీస్ నిర్బంధాన్ని ఎదుర్కొన్న చిట్టెం పురుషోత్తం రెడ్డి బరిలో దిగాడు. యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా అధ్యక్ష అభ్యర్థిగా అభ్యర్థి రేసులో కొనసాగుతున్నాడు. అదే విధంగా మరొకసారి నడిగడ్డ భవిష్యత్ యువతరం హక్కుల కోసం యువకులకు అండగా నిలిచేందుకు జిల్లా అధ్యక్ష రేసులో ఉన్న చిట్టెం పురుషోత్తం రెడ్డి కు ఓటు వేసి వేయించి గెలిపించగలరని సవినయంగా మనవి చేశారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాలు జైలు శిక్ష

కొత్తకోట,ఆగస్టు8(ప్రభాత ఉదయం) యువతిని ప్రేమించి మోసం చేసిన వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా కోర్టు విధించింది.కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కొత్తకోట మండలంలోని పాలెం గ్రామనికి చెందిన చింతకాయల లక్ష్మీనారాయణ 2018లో అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి మోసం చేశాడని తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాలెం గ్రామనికి చెందిన చింతకాయల లక్ష్మీనారాయణ పై 2018లో అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి మోసం చేశాడని అప్పటి ఎస్సై రవికాంత్ రావు,సీఐ సోమ్ నారాయణ సింగ్ కేసు నమోదు చేశారని . ప్రస్తుత వనపర్తి డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఫైనల్ చార్జిషీట్లు చేశారు. కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి. కోర్టు కానిస్టేబుల్ తిరుపతయ్య, శ్రీనివాసులు, కలిసి పీపీ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సాక్షులను ప్రవేశపెట్టారని ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి ఎం.ఆర్ సునీత పూర్వపరాలు పరిశీలించి నిందితునికి శిక్ష ఖరారు చేశారు. మోసపోయిన యువతి కి 90,వేల రూపాయలు నష్టపరిహారం అందించేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబులను ఎస్సై అభినందించారు.



జిల్లా సీనియర్ జర్నలి స్ట్ చుక్క సుదర్శన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించు శుభాకాంక్షలు తెలుపుతున్న మిత్రులు

# సామాజిక సేవల్లో రాణించాలి

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు

గద్వాల,ఆగస్టు8(ప్రభాత ఉదయం) జర్నలిజంతో పాటు పలు సామాజిక సేవలో రాణిస్తూ అందరి మన్ననలు పొందాలని పలువురు జర్నలిస్టులు సూచించారు. గురువారం టియుడబ్ల్యుజే ఐజేయు జిల్లా కోశాధికారి, సీనియర్ జర్నలిస్ట్ చుక్క సుదర్శన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక జర్నలిస్టులు శుభాభినందనలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు ఆంధ్రజ్యోతి వెంకటేష్, సాక్షి కిరణ్, ఈటివి బాబన్న, హెచ్ఎంటీవి గోకారన్న, టీవీ 5 వెంకటేష్, టీన్యూస్ గోకారి, నందా, బాష, నర్సింహులు రఘు తదితరులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేయడం సరికాదు

## న్యాయపరంగా పోరాడుతాం

## అమిదుల్ల నగర్ మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్.



శంషాబాద్, ఆగస్టు 8(ప్రభాత ఉదయం) ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయాలని ప్రభుత్వం ఆలోచించడం సరైన పద్ధతి కాదని శంషాబాద్ మండలం హమీదుల్లా నగర్ గ్రామ మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని విస్తరించడంలో భాగంగా జవహర్ లాల్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి భాగంలో ఉన్న గ్రామ పంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. గ్రామ పంచాయతీలుగా ఉన్న ప్రాంతాలను ఏకంగా గ్రేటర్ హైదరాబాద్ లో కలపడం వల్ల ఈ ప్రాంత ప్రజలపై పనుల భారం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. ఇప్పటికీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు కనీస అవసరాలు అందడం లేదని గ్రేటర్ లో విలీనం చేయడం వలన ఈ ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతాయని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఆలోచించి ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించి విలీనాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కోలన్ సుష్మా మహేందర్ రెడ్డి

# రోడ్ల నిర్మాణం నాణ్యతగా చేపట్టాలి

## మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి

## సిసి రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు

శంషాబాద్,ఆగస్టు 8(ప్రభాత ఉదయం) ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు సిసి రోడ్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పేర్కొన్నారు. శంషాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారిని సిసి రోడ్డు గా మార్చిన సందర్భంగా పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. కౌన్సిలర్లు అజయ్ కుమార్. మక్కురి శ్రీకాంత్ యాదవ్. శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య. ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి

# బిజెపి రంగారెడ్డి జిల్లా ఐటి సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్‌గా దేవేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8(ప్రభాత ఉదయం) బిజెపి రంగారెడ్డి జిల్లా ఐటి సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ గా దేవేందర్ రెడ్డి నియమితులయ్యారు. నీ మేరకు బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దేవేందర్ రెడ్డి ఏబీవీపీలో ఎంతోకాలం పనిచేశారు. ఈ సందర్భంగా బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలిపి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే విధంగా సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం తో పదవి కట్టబెట్టిన నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్ మార్గదర్శకత్వం లో సోషల్ మీడియా ని,తెలంగాణ బీజేపీ ఐటీ విభాగం వ లోరంగారెడ్డి జిల్లా ని ఆదర్శంగా తీసుకునేలా కృషి చేస్తానన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

కొత్తకోట,ఆగస్టు8(ప్రభాత ఉదయం)కొత్తకోట ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మొగిలి డిమాండ్ చేశారు. గురువారం ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో కొత్తకోట గవర్నమెంట్ బాలుర హై స్కూల్ అదేవిధంగా కొత్తకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల ను కలిసి పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకుంటూ గురువారం సర్వేలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ... కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ని బాయ్స్ హై స్కూల్ లో 410 మంది విద్యార్థులకు గాను 8 గదులుఉన్నాయని , గర్ల్స్ హైస్కూల్లో 308 మంది విద్యార్థులకు 6 గదులు. విద్యార్థినిలకు సరిపడ బెంచీలు. ఫ్యాన్లు కూడ లేవని నేటికీ కొత్తకోట మండలానికి ఒక తలమానికంగా ఉన్న ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ , గర్ల్స్ హై స్కూల్ కు ఇప్పటికీ వరకి శాశ్వత భవనాలు లేక ఇరుకు గదులలో చెట్ల కింద విద్యను అభ్యసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి కార్యక్రమం లో ప్రభుత్వ బాలుర,బాలికల హైస్కూల్ సెలెక్ట్ అయ్యింది కానీ పనులు మాత్రం అసంతృప్తిగా మిగిలిపోయాయని కనీసం విద్యార్థిని విద్యార్థులు కూర్చొని భోజనం చేయడానికి బెంచీలు, వంట గది కూడాలేవని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని కొత్తకోట మండలానికి ఒక డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజ వర్ధన్, పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.